www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
23 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## దుష్ట పాలనను తరిమి కొడుదాం సుస్థిర కాంగ్రెస్ పాలన అందిద్దాం 2



### విష్ణన్నపై విషప్రచారంకు ఓటుతో బుద్ధిచెప్పాలి

అసెంబ్లీ ఎన్నికలలో షాద్ నగర్ నుంచి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి బరిలో నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వల్ప గుండెపోటుతో ఆసుపత్రిలో చేరితే సోషల్ మీడియా లో అసత్యాలతో 2



### పటాన్ చెరులో బీఎస్పీకి పెరుగుతున్న బలం

పటాన్ చెరు నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీకి రోజు రోజుకు బలం పెరుగుతోంది. బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అనుసరిస్తున్న వ్యూహాలు పార్టీకి కలిసి వస్తున్నాయి. 6



### కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీ–ఆర్ఎస్ కు వేసినట్లే

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ లోని వెంకటేశ్వర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, మహేందర్ నగర్, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో 5



# బీజేపీ ఎల్బీనగర్ లోకల్ మేనిఫెస్టో రిలీజ్

- హామీలను నెరవేర్చని గోల్‌మాల్‌గాళ్లకు బుద్ధి చెప్తాం
- హయత్‌నగర్‌లో ఆడిటోరియం ఏర్పాటుకు కృషి
- కబ్జాల బారి నుంచి భూములు, చెరువుల పరిరక్షణ
- బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి
- కార్పొరేటర్లతో కలిసి మేనిఫెస్టోలోని అంశాల వెల్లడి

## ప్రజాకాంక్షలకు అద్దం పట్టేలా.. బీజేపీ మేనిఫెస్టో

**ఎల్బీనగర్, విశాల భారతి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలాంటి పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన వారందరికీ చేరువ చేయడమే బీజేపీ లక్ష్యమని ఎల్బీనగర్‌బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్‌లోని పార్టీ ఆఫీస్‌లో కార్పొరేటర్లతో కలిసి రంగారెడ్డి ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ముందుగా మేనిఫెస్టో రిలీజ్‌చేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల మేనిఫెస్టోలు మాయల హామీల కరపత్రాలన్నారు. క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మేనిఫెస్టో మాత్రమే అన్నారు. బీజేపీ రాష్ట్ర స్థాయి మేనిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చోటు దక్కడమంటే, వరద, డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్న ఎల్‌బీనగర్ పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర మేనిఫెస్టోలోని ..మిగతా |2| లో



## కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలుతుంది

బండి రమేష్

**విశాలభారతి,కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మోతినగర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్, వారి సతీమణి లకుమాదేవితో రోడ్ షోలో పాల్గొన్నారు. భర్త గెలుపే లక్ష్యంగా సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అందేలా పక్కా ప్రణాళికతో ఇంటింటా ప్రచారం చేస్తూ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, ప్రజలే మా బలగం కార్యకర్తలే మా బలం కాబట్టి, తెలంగాణ ఇచ్చిన సోనియామ్మ కు కృతజ్ఞత తెలపాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్పల్లి మూసాపేటలో రోడ్ ..మిగతా |3| లో

## బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- సరూర్‌నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

**మహేశ్వరం, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూ జరుగలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సరూర్‌నగర్ ..మిగతా |3| లో



vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
గురువారం,
23 నవంబర్ 2023
హైదరాబాద్





# బీజేపీ ఎల్బీనగర్
# లోకల్ మేనిఫెస్టో రిలీజ్

**ఎల్బీనగర్, విశాల భారతి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలాంటి పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన వారందరికీ చేరువ చేయడమే బీజేపీ లక్ష్యమని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్‌లోని పార్టీ ఆఫీస్‌లో కార్పొరేటర్లతో కలసి రంగారెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ముందుగా మేనిఫెస్టో రిలీజ్ చేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మేనిఫెస్టోలు మాయల హామీల కరపత్రాలన్నారు. క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మేనిఫెస్టో మాత్రమే అన్నారు. బీజేపీ రాష్ట్ర స్థాయి మేనిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చోటు దక్కడమంటే, వరద, డ్రైనేజీ సమస్యలతో సతమతమువుతున్న ఎల్‌బీనగర్ పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు.

రాష్ట్ర మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గ స్థాయి, డివిజన్ స్థాయి సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్ధేశంతో 'ఎల్బీనగర్ లోకల్ మేనిఫెస్టోను రిలీజ్‌చేశామన్నారు. ఈ మేనిఫెస్టోను కూడా క్షేత్ర స్థాయిలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర మేనిఫెస్టోలోని హామీలతో పాటు ఎల్‌బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోలోని హామీలను కూడా కార్పొరేటర్ల సహకారంతో నెరవేరుస్తానని సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఏవేవో హామీలు ఇచ్చి వాటిని పరిష్కరిస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేసుకుని, కోర్టు కేసుల వల్ల సమస్య పరిష్కారం కాలేదని, జీవోలో తప్పులు దొర్లడం వల్ల తాము ఇచ్చిన హామీని ప్రస్తుతం నెరవేర్చలేక పోయామని, మరోసారి అవకాశం ఇస్తే వాటిని నెరవేరుస్తామని ఓట్ల కోసం వచ్చే వారి పట్ల ప్రజలు అలర్ట్‌గా ఉండాలన్నారు. బీజేపీ కార్పొరేటర్లు తమ డివిజన్లలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నప్పటికీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం వాటిని అడ్డుకుంటూ తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి ఎలాంటి కుటిల యత్నాలు చేశాడో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు.

బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రజాసేవ చేయడానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపిస్తే, కార్పొరేటర్లతో కలసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చంద్రా గార్డెన్ నుంచి సాగర్ రింగు రోడ్డు వరకు, సాగర్ రింగు రోడ్డు నుంచి నాగోల్ వరకు యూజీడీ, స్ట్రామ్ వాటర్ ప్రధాన పైప్‌లైన్లను రోడ్లు ధ్వంసం కాకుండా టన్నెల్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పైప్‌లైన్ వల్ల హయత్‌నగర్, నాగోల్, మన్సూరాబాద్, బీయన్‌రెడ్డినగర్, కొత్తపేట డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా హయతనగర్ ఆర్టీసీ బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో ఆడిటోరియం ఏర్పాటు చేస్తామని సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. సర్వే నెం.58 ఫత్తులగూడలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలం పట్టాలు ఇప్పిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చడం కొరకు సుష్మా చౌరస్తా నుంచి కామినేని చౌరస్తా వరకు యుద్ధ ప్రాతిపదికన 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టి, రోడ్డు విస్తరణలో భూమి పోయిన వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. హయత్ నగర్-ఇంజాపూర్ రోడ్డు, హయత్‌నగర్, సాహెబ్‌నగర్, బీయన్‌రెడ్డినగర్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డిలతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విష్ణన్నపై విషప్రచారంకు ఓటుతో బుద్ధిచెప్పాలి

- హాస్పిటల్ లో ఉన్నోడిపై అసత్యాలతో విషం చిమ్ముతారా
- సేవకున్ని ఓటుతో అసెంబ్లీకి పంపాలి.
- జబర్దస్త్ ఫేమ్ కొమురక్క.

**షాద్ నగర్‌విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలలో షాద్ నగర్ నుంచి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి బరిలో నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వల్ప గుండెపోటుతో ఆసుపత్రిలో చేరితే సోషల్ మీడియా లో అసత్యాలతో విషం చిమ్ముతున్న చిల్లరగాళ్ళకు ఓటు ద్వారా తగిన బుద్ధిచెప్పాలని, జబర్దస్త్ ఫేమ్ కొమురక్క కోరారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని సంగెం,పోల్కొని గుట్ట తాండ,ఎక్లాస్ ఖాన్ పేట్, భైర్కాన్ పల్లి, మంగళిగూడ, పాటిగడ్డ,కోనాయపల్లి,సంతాపూర్, కొత్తపేట తదితర గ్రామాల్లో విష్ణువర్ధన్ రెడ్డికి మద్దతుగా కొమురక్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురక్క మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన విష్ణన్న ఆరోగ్యం గురించి మహిళలు ఆరా తీస్తున్నారని, అన్న సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మన మధ్యకు వస్తాడన్నారు. సేవకున్ని మీఓటుతో అసెంబ్లీకి పంపాలని సింహం గుర్తు పై ఓటు వేసి అసెంబ్లీకి పంపవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు పసుల నర్సింహా యాదవ్,కర్రెడ్ల నరేందర్ రెడ్డి,వీరేందర్ నాయక్, కుమార్ గుప్త,పారేష్ యాదవ్, సంగెం శ్రీనివాస్, నాయకులు,కార్యకర్తలు,వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# దుష్ట పాలనను తరమి కొడుదాం, సుస్థిర కాంగ్రెస్ పాలన అందిద్దాం

**కొలను హనుమంత రెడ్డి**

**విశాలభారతి, కుత్బుల్లాపూర్:** ప్రజలకు ఇందిరమ్మ పాలన తక్షణమే అవసరమని, కాంగ్రెస్ అధికారములకు రావలసిన ఆవశ్యకత ఉందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంతరెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను హనుమంతరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతమున్న దుష్ట పరిపాలన ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలన్నారు. సుస్థిర పాలనను అందించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గడప గడపకు ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కల్పన సొసైటీ, బాపూనగర్,గణేష్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి, కె.పి.విశాల్‌గౌడ్. అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్, జాకీర్, జెస్సీపాల్, చింతల నాగరాజ్, రాధాకృష్ణ, సిద్ధయ్య, బంటు నరేష్, పెప్సీ రాజు, వెంకటేశ్వరరావు, సుజాత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# తోటకూర వజ్రేష్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్..**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ, డివిజన్లో సిపిఐ పార్టీ బలపరిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒకటవ డివిజన్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మజాక్, సిపిఐ పార్టీ నాయకులు జె లక్ష్మి, ప్రమీల, దండు రమేష్, సిహెచ్ మాధవి, మహాలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.డి అన్వర్, హరీష్, సిపిఐ నాయకులు ఇస్తారు,సోమ రాజు, జి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ మొగులయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- సరూర్‌నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

**మహేశ్వరం, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూ జరుగలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్, చెరుకుతోట కాలనీ, సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం, సరూర్‌నగర్ చౌడీ, సరూర్‌నగర్ గాంధీబొమ్మ, భగత్‌సింగ్‌నగర్‌లో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదగడానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. బస్తీలలో నివసించే ప్రజల కోసం ఇంటి ముంగిటే బస్తీ దవాఖానాలు ప్రారంభించామన్నారు. ఇప్పటికే డివిజన్‌ను చాలా అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే డివిజన్ రూపురేఖలు పూర్తిగా మారుస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన హామీతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశానని గుర్తుకు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మరో హైటెక్ సిటీగా మారుతుందని, దీంతో స్థానిక యువతకు పెద్దమొత్తంలో ఉద్యోగ అవకాశాలు దొరకనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నీలం ప్రచార హోరు..
# బీఎస్పీ జోరు



- పటాన్ చెరులో బీఎస్పీ ప్రచార రథాల పరుగులు
- రెపరెపలాడుతున్న నీలిరంగు జెండాలు

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఎస్పీ ప్రచారం నియోజకవర్గంలో జోరందుకుంది. బీఎస్పీ ప్రచార రథాలు పరుగులు పెడుతుండగా, ఎటు చూసినా నీలిరంగు జెండాలు రెపరెపలాడుతున్నాయి. నీలం మధు ముదిరాజ్ సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్ షోలతో ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారాన్ని పక్క ప్రణాళికతో కొనసాగిస్తున్నారు. తనదైన శైలిలో ప్రచారాన్ని చేపడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఇంటి బిడ్డగా తనకు ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. నియోజకవర్గంలో నీలం మధు ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. గ్రామ గ్రామాన, గల్లి గల్లిలో ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రత్యేకించి మహిళలు నీలం మధు నుదుట తిలకం దిద్ది, మంగళహారతులతో స్వాగతిస్తున్నారు. ప్రచారంలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. ఓవైపు నీలం మధు వ్యూహాత్మకంగా ప్రచారం చేస్తుండగా, మరోవైపు ఆయన సతీమణి ముమ్మరంగా ప్రచారం చేస్తూ మహిళలను ఆకర్షిస్తున్నారు. ఆపద్బాంధవుడిగా ఆపదలో ఆదుకుంటూ, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న తన భర్తకు ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని ఆమె ప్రజలను కోరుతూ నీలం మధు గెలుపుకు కృషి చేస్తున్నారు. బీఎస్పీ జిందాబాద్, జై నీలం మధు నినాదాలు మార్మోగుతున్నాయి. మొత్తానికి ప్రచారంలో నీలం మధుకు జనం జై జైలు కొడుతున్నారు. బీఎస్పీ కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల్లో జోష్ పెరుగుతోంది. ప్రచారంలో ఏనుగు దూసుకుపోతోంది.











## కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

- బోడుప్పల్లో 15వ డివిజన్లో "కాంగ్రెస్ పార్టీ" ప్రచారం
- మంత్రి మల్లారెడ్డికి ఓటమి భయం పుట్టింది
- కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్..

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి అధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పండు గౌడ్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చెప్పే గారడి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, కెసిఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నీటి మీదే రాతలే అని,కాంగ్రెస్ పార్టీ ఆమోదయోగ్యమైన ప్రజలందరికీ ఉపయోగపడే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు, ప్రజలు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మంత్రి మల్లారెడ్డి వర్గం ఓటమి భయంతో ప్రజలను ప్రలోభ పెట్టేందుకు శతవిధాల ప్రయత్నాలు ప్రారంభించారని, ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని ప్రజలు ఇతర పార్టీల మాయమాటలు నమ్మకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధికతో మెజార్టీతో గెలిపించి మంత్రి మల్లారెడ్డికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,15వ డివిజన్ నాయకులు,వివిధ కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలుతుంది

**బండి రమేష్**

**విశాలభారతి,కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మోతినగర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, వారి సతీమణి లకుమాదేవితో రోడ్ షోలో పాల్గొన్నారు. భర్త గెలుపే లక్ష్యంగా సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అందేలా పక్కా ప్రణాళికతో ఇంటింటా ప్రచారం చేస్తూ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, ప్రజలే మా బలగం కార్యకర్తలే మా బలం కాబట్టి, తెలంగాణ ఇచ్చిన సోనియామ్మ కు కృతజ్ఞత తెలపాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్పల్లి మూసాపేటలో రోడ్ షో నిర్వహించారు,అనంతరం మహిళా కార్యకర్తలతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. అన్ని రంగాల్లో మహిళలకు ప్రధాన పాత్ర కల్పించిన



ఘనత సోనియమ్మకే దక్కిందని కొనియాడారు. బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా వారం రోజులు పని చేస్తే విజయం కాంగ్రెస్ పార్టీని ఇస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ కీ ఓటు వేసి గెలిపించి సోనియాగాంధీ రేవంత్ రెడ్డిలకు బహుమతిగా ఇవ్వాలని ఓట్లకు విజ్ఞప్తి చేశారు. . కూకట్పల్లిలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాను నేను మాట ఇస్తున్నాను కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ మ్యారేజ్ ఎలాగైతే కూలిందో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలాగే కూలిపోతుంది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు

- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధికి పట్టం కడుదాం
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాంధీకి అడుగడుగునా అపూర్వ స్వాగతం
- మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు
- మియాపూర్ లో గాంధీ ప్రచారంలో దండులా బిఆర్ఎస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్, సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ. కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ను గెలిపించండి

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి 27వ వార్డులోని (దుండిగల్ తాండ 1, తాండ 2), వార్డు నెంబర్ 1, 28 లలోని చర్చి గాగిల్లాపూర్ సర్వే. నెంబర్ 214, చైతన్య కాలనీ, ఓల్డ్ గాగిల్లాపూర్, 2,3,4,5 వార్డులలోని దుండిగల్, నాగులూర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించవచ్చు అని నమ్మి తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి, ప్రత్యేక నిధులతో మౌనిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ప్రజా నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నాడు చిన్న చిన్న గ్రామాలుగా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో అఖండ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అనుమానాస్పదంగా గుర్తు తెలియని యువకుడి శవం లభ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది.స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సై దశరథ్ పరిశీలించారు. యువకుడి వయస్సు 25 ఏళ్ల మధ్య ఉంటుందని, ఒంటిపై నీలిరంగు చొక్కా బ్లాక్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియ రాలేదని మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే 9848863569, 93818 67314 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.



# బండారి లక్ష్మారెడ్డికి వడ్డెర సంఘం మద్దతు

- మనసున్న నాయకుడు బిఎల్ఆర్.
- ఏకగ్రీవ తీర్మానం చేసిన రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంక్షేమ సంఘం

**ఉప్పల్ ,విశాలభారతి:** ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలర్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంక్షేమ సంఘం. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఅర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంఘం వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమ వడ్డెర సంఘానికి సంక్షేమ సంఘం భవనం లేదని ఈ సమస్య వల్ల తమకు సంఘ సమావేశాలకు ఇబ్బందీ ఉన్నందున కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహాయం కోరగా దానికి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి . హామీ ఇచ్చారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, BLR ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి . కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బొదాసు లక్ష్మీనారాయణ, బొదాసు రవి, సంఘం నాయకులు శివరాత్రి రాజయ్య, పల్లపు లింగయ్య, గొల్లేన ఎల్లయ్య, కొమ్మరాజుల రాజు, పల్లపు సంపత్, శివరాత్రి వెంకటయ్య, గుర్రం శంకర్, గోల్లేన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.






# ఆటలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

- ఏసీపీ జైపాల్ రెడ్డి
- మెట్టుగూడలో కిడ్స్ ఫ్లై కార్ల షోరూం ప్రారంభం

**సికింద్రాబాద్,విశాలభారతి:** పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటపాటలు ఎంతో దోహదపడతాయని,ఆటల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా శరీర దృఢత్వం వస్తుందని ఈస్ట్ జోన్ ఎసిపి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మెట్టుగూడ ప్రధాన రహదారిలో చిన్నపిల్లల విద్యుత్ వాహనాల ఆట వస్తువుల షోరూమ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు విద్యతో పాటు అదే విధంగా ఆటపాటలు పిల్లల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆట వస్తువులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని పిల్లలకు ఆడుకోవడానికి కేటాయించాలని ఆయన కోరారు.ఆటపాటల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజంతో ఆనందిస్తారని తెలిపారు. అనంతరం సహన ట్రేడింగ్ కిడ్స్ ఫ్లై సీఈవో భాగ్య సుబ్రహ్మని నాయుడు,మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వరయ్య, తిరుపతి, లు మాట్లాడుతూ చిన్నారులకు విద్యుత్ వాహనాలను ఆటోల కొరకు అందించేందుకు ఈ సంస్థను 2018లో నెలకొల్పామని తెలిపారు. ఇప్పటివరకు మొదటగా పంజాగుట్టలో భారీ షోరూం నెలకొల్పగా రెండవ షోరూమ్ ని మెట్టుగూడలో నెలకొల్పడం జరిగిందన్నారు.పేద మధ్య తరగతి వర్గాల వారు కొనే విధంగా అందుబాటు ధరల్లో ఐదు వేల నుండి మొదలుకొని యాభై వేల వరకు విద్యుత్తు వాహనాలు విక్రయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లాలాగూడ ఎస్ హెచ్ ఓ మధులత,యువాన్సు నాయుడు,పాల్గొన్నారు.



## ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నేత సాధు శ్రీనివాస్

**పెద్ద అంబర్పేట,విశాల భారతి:** కుంట్లూర్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ తరుపున ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకుడు సాధు శ్రీనివాస్ తదితరులు.



## మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతు తెలిపిన ఆర్టిస్టులు

**ఆర్టిస్టుల ప్రభుత్వ పథకాలు అందించాలని విజ్ఞప్తి**

**విశాలభారతి,మల్కాజ్ గిరి:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన మర్రి రాజశేఖర్ రెడ్డి కి ఆర్టిస్టులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో తమకు ఏవి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మర్రి రాజశేఖర్ రెడ్డి తమకు సంపూర్ణంగా సహకారం అందిస్తారని నమ్మి తనను కలిసి తన ఆయనకు చిత్రపటాన్ని తనకు అందించామని వివరించారు ఆర్టిస్ట్ సభ్యులు తెలిపారు. దళిత బంధు అందిస్తున్న విధానంను ఆర్టిస్టులకు అందించాలని ఆయన ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారని వివరించారు. మల్కాజ్గిరి లో మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత తమదని ఆర్టిస్టులందరూ ఏకమై స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్టు అసోసియేషన్ సభ్యులు స్థానికులు ఇతరులు పాల్గొన్నారు.



## బలవంతంగా బీఆర్ఎస్ కండువా కప్పారు

- **నీలం మధు వెంటే ఉంటా.. బీఎస్పీలోనే కొనసాగుతా**
- **మనసు చంపుకొని పని చేయలేను**
- **అమీన్ పూర్ కౌన్సిలర్ సదువు మల్లేష్**

**పటాన్ చెరువిశాలభారతి:**
తమ ఇష్టపూర్వకంగా బీఆర్ఎస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో బిఎస్పిలో చేరినట్టు అమీన్ పూర్ 19వ వార్డు కౌన్సిలర్ చదువు మల్లేష్ తెలిపారు.
బలవంతంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ కండువా కప్పారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కౌన్సిలర్ సదువు మల్లేష్ తన కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీలం మధుకు మద్దతుగా తమ కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి నిర్ణయం తీసుకొని బీఎస్పిలో చేరామని అన్నారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తన ఇంటికి వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని తనకు ఇష్టం లేకున్నా ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లి బీఆర్ఎస్ కండువా బలవంతంగా వేయించారని తెలిపారు. మనసు చంపుకొని పని చేయలేమని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడం తన కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు ఇష్టం లేదని చెప్పారు. తాము నీలం మధు ముదిరాజ్ వెంటే ఉంటామని, బీఎస్పీలోనే కొనసాగుతామని తేల్చి చెప్పారు. బీఎస్పీ గెలుపు కోసం పని చేసి నీలం మధుకు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సదువు మల్లేష్ తెలిపారు.

# చిక్కుల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





- **ఇందిరా గాంధీ విగ్రహానికి మంత్రి ఫ్లెక్సీలు**
- **కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**విశాలభారతి,సనత్ నగర్:** సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చిక్కుల్లో పడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాంగోపాల్పేటలో ఇందిరా గాంధీ విగ్రహానికి ఆయన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి అవమానించారని స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ ఆరోపించారు.రాంగోపాల్ పేట్ లోని ఇందిరా గాంధీ విగ్రహం ముఖం కనబడకుండా తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫ్లెక్సీ ని ఏ విధంగా అడ్డు పెడతారని ఆమె ప్రశ్నించారు. టిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీరుకు నిరసనగా అదే స్థలంలో బయటాయించి నిరసన గళాన్ని వినిపించారు. అధికార దాహంతోనే ఇంతటి దారుణానికి పాల్పడ్డారని, తాను చెప్పిందే వేదం చేసిందే నిజం అన్నట్లు వ్యవహరించడం ప్రజలు సహించరని దుమ్మెత్తారు. అధికార పార్టీ అహంకారానికి ఇది నిలువెత్తు నిదర్శనం అని, ఇలాంటి నేతలను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే ప్రజలు నిలువునా దోపిడీకి గురవుతారు అవమానాలు ఎదుర్కొంటారని సూచించారు.

**కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నేతలు**

సనత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది.బీఆర్ఎస్ తోపాటు వివిధ పార్టీల పార్టీలకు చెందిన పలువురు నేతలు కోట నీలిమ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గండు కప్పుకొని పార్టీలో చేరారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లక్ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి వెంకటేష్ యాదవ్,నాయకులు నందగోపాల్, వెంకటేష్ రెడ్డి,గోపాల కృష్ణ యాదవ్, సతీష్ కుమార్, లక్ష్మి, భాస్కర్ రావు లతో పాటు 200 మంది నాయకులు హస్తం గూటికి చేరారు. అవినీతి అహంకార పూరితమైన ప్రభుత్వంను కులదోయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి అన్ని పార్టీల నుండి కాంగ్రెస్ లోకి రావడం శుభ పరిణమన్నారు. మాట్లాడుతూ.. సనత్ నగర్ లో నీలిమ కొమ్మూరి వెంకటేష్‌యాదవ్ కచ్చితంగా గెలస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే

- **కూన శ్రీశైలం గౌడ్**
- **బీఆర్ఎస్,కాంగ్రెస్ లకు ప్రత్యామ్నాయం బీజేపీ**





**విశాలభారతి, కుత్బుల్లాపూర్:**
కుత్బుల్లాపూర్ 131 డివిజన్ లోని వెంకటేశ్వర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, మహేందర్ నగర్, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి తిరుగుతూ, ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనని గెలిపించాలని కూన శ్రీశైలం గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కుత్బుల్లాపూర్ డివిజన్ లో బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా గెలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని.. కాంగ్రెస్ కి ఓటేస్తే ఎన్నికలయ్యాక కెసిఆర్ పార్టీలో చేరుతారని చూస్యం చెప్పారు.బీఆర్ఎస్ ఖతమైందని, ప్రజలంతా బిజెపి వైపే ఉన్నారని,. ఎన్నికల బీజేపీ హామీలను ప్రజలకు వివరించారు. బస్తీలలో మౌలిక సౌకర్యాలతో పాటు, పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ గౌరవించుకుంటామని వారికి ఇండ్లు పెన్షన్లు ఇప్పిస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమ కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డును కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తామని, జీడిమెట్ల ఈఎస్ఐ ఆసుపత్రిని ఆధునీకరించి, ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రికి దీటుగా అందరికీ అందుబాటులోకి తెస్తామని అన్నారు. అన్ని కుల సంఘాలకు సంక్షేమ భవనాలు ఏర్పాటు చేస్తామని, పేదలు శుభకార్యాలు చేసుకునేందుకు ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ కు దీటుగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మించే పేదలకు ఉచితంగా అందుబాటులోకి తీస్తామని తెలిపారు. ఐడిపిఎల్ చౌరస్తా నుండి గడ్డి మైసమ్మ వరకు ఫ్లై ఓవర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి,జనసేననాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు





# పటాన్ చెరులో బీఎస్పీకి పెరుగుతున్న బలం

- **నీలం మధుకు అన్ని వర్గాల ప్రజల మద్దతు**
- **బహుజన సమాజ్ పార్టీలో చేరికల జోరు**



**పటాన్ చెరువిశాలభారతి** పటాన్ చెరు నియోజక వర్గంలో బహుజన సమాజ్ పార్టీకి రోజు రోజుకు బలం పెరుగుతోంది. బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అనుసరిస్తున్న వ్యూహాలు పార్టీకి కలిసి వస్తున్నాయి. నీలం మధు ముదిరాజ్ ఓవైపు పక ద్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే మరోవైపు వివిధ పార్టీల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను తనవైపు తిప్పుకుంటూ బీఎస్పీ కండువాలను కప్పుతున్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు నీలం మధుకు మద్దతుగా బీఎస్పీ లో చేరుతున్నారు. దీంతో ఏనుగుకు మరింత బలం చేకూరుతోంది. తనకు పెరుగుతున్న బలంతో నీలం మధు ముదిరాజ్ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని పార్టీల కార్యకర్తలు నీలం మధు వైపు ఆకర్షితులవుతున్నారు.

**నీలం మధుకు మద్దతుగా బీఎస్పిలో చేరికలు..**

బీఎస్పీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా వివిధ పార్టీల నుంచి బీఎస్పీ పార్టీలో చేరారు. గుమ్మడిదలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబెర్ కల్పగురి అనిత మల్లేష్, రామచంద్రపురం పరిధిలోని కాకతీయ నగర్ కి చెందిన అర్బజ్, అరవింద్, అంజి, అబ్దుల్, వేణు, సన్నీ, దుర్గాప్రసాద్, షణ్ముఖ్, మని, శ్యామ్, ప్రణీత్ జ్యోతి నగర్ కి చెందిన కలీం సయ్యద్, శ్రీనివాస్ కుమార్, నర్సిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మయూరి నగర్ కి చెందిన కార్తీక్, మణికంఠ, సునీల్, నాగసాయి, సూర్య, అశోక్ నగర్ కి చెందిన ఫెరోజ్, చోటు, అమన్, మధు, శివ, శ్రవణ్ తదితరులు నీలం మధు ముదిరాజ్ సమక్షంలో నీలిరంగు కండువాలు కప్పుకున్నారు.





# భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటం

- **మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**
- **కందుకూరు మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం**

**మహేశ్వరం, విశాల భారతి:** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటామని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ హామీ ఇచ్చారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గూడూరు, మాలగూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ, ఎన్టీఆర్ తండా బెగర్ కంచ, మీర్ఖాన్ పేట, ఆకులమైలారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. బీఆర్ఎస్పాలనలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నీళ్లకంటే లిక్కర్ ఎక్కువగా లభిస్తోందన్నారు. ఆర్టీసీ, కరెంటు ఛార్జీలు పెంచినా , సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకున్నా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏనాడూ నోరు మెదపలేదన్నారు. కందుకూరు మండలంలో విస్తృతంగా ప్రచారం చేసిన శ్రీరాములు యాదవ్ సబితమ్మ పార్మాసిటీతో రైతుల భూములతో దందా చేస్తోందని ఆరోపించారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు లేక స్టూడెంట్లు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పేదలకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్స్, ఫించన్లు, దళిత, బీసీ ఇవ్వకుండా బీఆర్ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్ ఇవ్వకుండా తెలంగాణ సమాజాన్ని వంచిస్తున్నారని శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లీడర్లు లక్ష్మణ్ ముదిరాజ్, ఎగ్గిడి సత్తయ్య, కందుకూరు అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎంపీపీ మంద జ్యోతి పాండు, ప్రజాప్రతినిధులు మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, బక్క మల్లేష్, వసంత కృష్ణా గౌడ్, గౌర ప్రభాకర్, రేఖా బాబురావు, వరికుప్పల బాలరాజు, హరిబాబు, మహేందర్, పున్న భిక్షపతి, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, అర్చన వెంకన్న, సురేష్, మల్లేష్, బీజేవైఎం అధ్యక్షుడు లింగం యాదవ్, బుర్ర దిలీప్ గౌడ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా పాలనాదికారి భారతి హోళీ కేరి**



**విశాలభారతి,రంగారెడ్డి:** ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పాలనాదికారి భారతి హోళీ కేరి అన్నారు. రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయావరణంలో ఆమె బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియమ,నిబంధనలు ఓటు హక్కు వినియోగం మరియు పలు అంశాలపై మాట్లాడారు. మరో రెండు రోజులలో మొత్తం ఏవీయం లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా అందరూ ఓట్లు వేయండని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు పాల్పడితే సి విజిల్ అప్ ద్వారా ఫిర్యాదు చేయండని పేర్కొన్నారు. దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.




# కెసీఆర్ పాలనలో ప్రజలందరూ కల్సి ఉన్నారు

- **మూసాపేట లో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రజా ఆశీర్వాద ర్యాలీ**
- **బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేవైఎం నాయకులు పృథ్వి**

**విశాలభారతి,కూకట్ పల్లి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఎం కేసీఆర్ పటిష్టమైన చర్యలు తీసుకున్నారని కూకుట్ పల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. మూసాపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద ర్యాలీని చేపట్టగా, మాజీ కార్పొరేటర్ టు శ్రావణ్ కుమార్ తో కలిసి ర్యాలీలు నిర్వహించారు. ఎటువంటి విభేదాలు లేకుండా ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారని. మూసాపేటలో ఎక్కువ శ్రీకాకుళం ఒరిస్సా ప్రాంతాలకు ప్రజలు నివసిస్తు ఉంటున్నారు, వారందరి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలు అందించిన ప్రభుత్వం కెసిఆర్ ది అని వివరించారు. ర్యాలీలో భాగంగా మూసాపేట ఇందిరా గాంధీ విగ్రహం నుండి మొదలైన ర్యాలీ జనతా నగర్ యాదవ బస్తి గుడిసెట్ రోడ్ భరత్ నగర్, అవంతి నగర్ తోట బబ్బుగూడ ప్రాంతాల మీదుగా సాగింది.

**బిఆర్ఎస్ లో చేరిన బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వీ.**

మేడ్చల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వి రాజీనామా చేసి, మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ పార్టీ కండువా కప్పి తనను పార్టీలోకి ఆహ్వానించారు ఆ తర్వాత బిజెపి తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టారు బిజెపి పార్టీ కోసం పనిచేసిన నేతలకు టికెట్ ఇవ్వకుండా జనసేన పార్టీ నేతలకు టికెట్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాధవరం కృష్ణారావు గెలుపు కోసం పనిచేస్తానే పృథ్వి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

